అత్యవసరమైన ప్రతి చోటా అభివృద్ధి పనులు



మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 27 డిసెంబరు, 2025 | పేజీలు : 08

- సిపిఐ పోరాటాలతోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్రం
- మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు
- గుండ్లసింగారంలో ఘనంగా సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ వేడుకలు

# భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర



**భారత కమ్యూనిస్టు పార్టీ మొట్టమొదటిసారిగా 1925 సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ పట్టణంలో స్థాపించిన ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ, ఎన్నెన్నో సమరాలు చేసి నాటినుండి నేటి వరకు అమరవీరుల అరుణ రక్తపు ధారాలను సాక్షిగా ఎరుపెక్కిన ఎర్ర జెండా కు 100 ఏళ్లుగా రెపరెపలాడుతూనే ఉంది**

ప్రజాపక్షం/హనుమకొండ/గుండ్లసింగారం : భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర అని, సీపీఐ పోరాటాలతోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్ర మని, మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు గుండ్ల సింగారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఎదుట సిపిఐ పతాకాన్ని ఎగురవేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో సీపీఐ రాజీలేని పోరాటాన్ని నిర్వహించి దేశ ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కల్పించడంలో ముందంజలో నిలిచిందన్నారు.

2 లో



వాజేడు



భీమదేవరపల్లి



జఫర్‌గడ్



కాజీపేట



2 లో

## కేసముద్రంలో ఎమ్మెల్యే పర్యటన

# భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

**హనుమకొండ/గుండ్లసింగారం :** భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర అని, సీపీఐ పోరాటాలతోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్రమని, మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు గుండ్ల సింగారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఎదుట సిపిఐ పతాకాన్ని ఎగురవేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో సీపీఐ రాజీలేని పోరాటాన్ని నిర్వహించి దేశ ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కల్పించడంలో ముందంజలో నిలిచిందన్నారు. భారతదేశ స్వాతంత్రం రాక ముందు 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో డిసెంబర్ 26న ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక కుట్ర కేసులు ఎదుర్కొని, లక్షలాదిమంది ప్రాణ త్యాగాలతో, ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి భారతదేశానికి స్వాతంత్రం పోరాటం పాల్గొన్న ఘనత సిపిఐ దేనని అన్నారు. సీపీఐ 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కూడు, గూడు లేనటువంటి నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా ముందు ఉంటుందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణాలు ఇచ్చి, లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు భూమిని పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి తప్ప ఏ ఇతర పార్టీలకు లేదని వారు కొనియాడారు. నేడు పాలక వర్గాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు కొనసాగిస్తూ నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐ అని వారు తెలిపారు. నాటి స్వాతంత్ర్యోద్యమంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమాత్రం లేదని, స్వాతంత్ర్య పోరాటంలో వారు పాల్గొనలేదని అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినా ప్రజలకు నేటికీ స్వాతంత్ర్య ఫలాలు దక్కలేదని అన్నారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి సంపన్నులకే ఊడిగం చేస్తున్నదన్నారు. దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచి పెడుతూ, వారికి రాయితీలు ఇస్తూ రైతులని, కార్మికుల్ని, పేద ప్రజల నడ్డి విరుస్తూ, వారి సంక్షేమాన్ని మోడీ ప్రభుత్వం గాలికి వదిలేయడం జరిగిందని అన్నారు. ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ వర్గాలకు దోచి పెడుతున్న బీజేపీ ప్రభుత్వం చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. దేశంలో మతోన్మాదుల మెడలు వంచే శక్తి కమ్యూనిస్టులకే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు గాదె రాజయ్య, కట్కూరి కల్యాణ్, కట్కూరి కృష్ణ, జన్ను కృష్ణ, గాదె మొగిలి, జన్ను మహేష్, సిపిఐ నాయకులు పొనుగోటి రాము గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కొడపాక బాబు, మామునూరి దామోదర్, బొమ్మకంటి మహేష్, మాలోతు మంగ, నలువాల సంధ్య, కొలుగూరి రాధిక, గిన్నారపు రోహిత్, గుగులోతు సురేష్, గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/వాజేడు:** భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో శుక్రవారం గెస్ట్ హౌస్ ఆవరణలో సిపిఐ పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పుట్టి 100 సంవత్సరాలు గడిచిన పేద ప్రజలలో చెక్కుచెదరకుండా ప్రజా గుండెల్లో ఉన్నదని అన్నారు. జనవరి 18వ తారీఖున ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మిక సోదరులను అన్ని ప్రజాసంఘాల నాయకులను, సానుభూతిపరుల్ని అభిమానులను కోరారు. అదే విధంగా మహిళలు ఎర్ర చీరలు ధరించి, పురుషులు ఎర్ర చొక్కా ధరించి అధిక సంఖ్యలో హాజరై ఈ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు వారికి తోచిన సహాయం అందించాలని మా కార్యకర్తలు తమ ఇళ్ల వద్దకు వచ్చి విరాళాలు సేకరిస్తారని అందుకు మీరు స్పందించి కమ్యూనిస్టులకు మీకు తోచిన సహాయం అందించాలని, పేదలకు అన్యాయం ఎదిరించేది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. మండల కార్యదర్శి కట్ల రాజు, ఆనారాయణ, బొల్లె న రసింహారావు, అప్పాల సత్యం, లక్ష్మీనారాయణ, మహిళా కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**జనగామ టౌన్:** పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు లోని ఇందిరమ్మ కాలనీలో సిపిఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరించారు. నాయకులు వెంకన్న, ఆదిలక్ష్మి, శోభ, ఏసమ్మ, నవ్య, కృష్ణ, సుదర్శన్, ఐలయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**జఫర్‌గఢ్:** ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ పార్టీకి వందేళ్ల చరిత్ర ఉందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి, మండల కా ర్యదర్శి జువారి రమేష్ తెలిపారు. శుక్రవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామాలలో సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. సీపీఐ నాయకులు, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, మండల పార్టీ సహాయ కార్యదర్శి సమ్మయ్య, నాయకులు చంద్రమౌళి, గట్టుమల్లు, అజయ్, బుచ్చయ్య, సతీష్‌రెడ్డి, రాజు, సాయిలు, రాజియాబేగం, నర్సింహ, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

**లింగాలఘణపురం :** శత వారోత్సల సందర్భంగా మండల కేంద్రంలో, పలు గ్రామాలలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి, రావుల సదానందం ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సదానందం మాట్లాడుతూ, బ్రిటిష్ వలస పాలకులకు, ఆనాడు వ్యతిరేకంగా, జాతీయ ఉద్యమంలో, ప్రధాన పాత్రగా, ఉద్యమంలో, కమ్యూనిస్టులు ముందు నిలిచారన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో, లక్ష ఎకరాల భూములను పంచి పెట్టిన ఘనత, సిపిఐ పార్టీని వారు ధీమా వ్యక్తం చేశారు. నిరుపేద ప్రజలకు, ఇళ్ల స్థలాల కోసం, అలుపెరుగని పోరాటాలు చేసి, చరిత్రలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో, కుమార్, అంజయ్య, కృష్ణ, శ్రీనివాస్, లక్ష్మణ్, నర్సయ్య, వెంకన్న, యాదగిరి ,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి:** భీమదేవరపల్లి మండల కొత్తపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ కార్యదర్శి కామ్రేడ్ బోడ బాలరాజు సిపిఐ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న పుట్టిన సిపిఐ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు త్యాగాలు సిపిఐ చేసిందని అన్నారు. సిపిఐ భీమదేవరపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ఆదరి రమే ష్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కామ్రేడ్ కొంగల రామచందర్ రెడ్డి రావుల తిరుపతి పిట్టల రమేష్ అరెపల్లి కొమురయ్య రావుల చంద్రయ్య నడిగోటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**కమలాపూర్ :** ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి నకిర్త ఓదెలు అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల శత వసంత ఉత్సవాల సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ జెండా ను ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షతన సిపిఐ మండల సహాయ కార్యదర్శి గోలే మహేందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కొలుగూరి బాలరాజు, వంగపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి చిగురు రవి, సిపిఐ సీనియర్ నాయకులు రాము, ఆనందం, సిపిఐ కమలాపూర్ గ్రామ కార్యదర్శి జేరుపోతుల లచ్చయ్య పాల్గొన్నారు.

**కాజీపేట :** హనుమకొండ జిల్లాలోని కాజీపేట మండలంలో సిపిఐ 100 సంవత్సరాల జయంతి ఉత్సవాలను రావి నారాయణరెడ్డి కాలనీలో మడికొండలో ఘనంగా నిర్వహించుకున్నారు. కాజీపేట్ మండల కార్యదర్శి మాలోత్ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సందర్భంగా సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మొట్టమొదటిసారిగా 1925 సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ పట్టణంలో స్థాపించిన ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి జెండాను ఆవిష్కరించినారు, సిపిఐ కాజీపేట్ మండల సహాయ కార్యదర్శి బరిగెల కుడి స్వామి, ఏ ఆర్ ఆర్ కాలనీ కార్యదర్శి సాలా కుల సరూప, జిల్లా సమితి సభ్యురాలు లకావత్ లక్ష్మి, సీనియర్ నాయకులు మునిగేలా ఐలయ్య, మునిగాల స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు భుక్యేసరూప, భానోత్వనెమ్మ, మాలోత్ కమల, బల్లెపు మహేందర్, ఆర్ ఎన్ ఆర్ కాలనీ కార్యదర్శి గూగు లోత్ రమేష్, రజిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 11న ఒసి సింహ గర్జన

## ఒసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** జాతీయ స్థాయిలో ఒసిలకు కా ర్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, మొదటి నుండి అగ్ర కుల పేదలకు అన్ని రంగాల్లో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, హక్కుల సాధనకై జనవరి 11న ఆర్ట్స్ కళాశాల మైదానం లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభ ద్వా రా ఇడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ కాల పరిమితి 5 సంవత్సరాలకు పెంచాలని, ఇడబ్ల్యూఎస్ విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఇడబ్ల్యూఎస్ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఇడబ్ల్యూఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలని, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనే డిమాండ్లతో జనవరి 11న నిర్వహించే సభకు రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి, కమ్మ, వెలమ సోదరులు తరలిరావాలని ఓసీ జేపీసీ అధ్యక్షుడు పిలుపునిచ్చారు.శుక్రవారం బాలాజీ గార్డెన్స్ లో వీసం. సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ సన్నాహక సమావేశానికి, గోడ పత్రిక ఆవిష్కరణకు ఓసీ జేపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ. శ్రీనివాస్, ఓసీ జేపీసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అర్జుల. కిషన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ఓసీ కులాల ప్రతినిధులు సుధీర్, శంకర్, భీష్మనాథం, మాధవ శంకర్, శ్యామ్ సుందర్, చంద్ర శేఖర్, రవిందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్లారెడ్డి, మధుకర్ రెడ్డి, రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, సరోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,దేవేందర్ రెడ్డి, పార్థ సారథి, కృష్ణమూర్తి, డాక్టర్ అజిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతంపేట సర్పంచ్ మేక రమ్య భగవాన్ రెడ్డి,కేశవపూర్ సర్పంచ్ మోత్కుపల్లి శ్రీకాంత్ రెడ్డి ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించారు.

# దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్ 47వ జన్మదిన వేడుకలను వరంగల్ లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. హంటర్ రోడ్ శ్రీసాయి కాలనీలోని పిఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకలకు టీయూడబ్ల్యూజే, ఐజేయూ వరంగల్, హనుమకొండ జిల్లాల నాయకులు, జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు దుర్గాప్రసాద్ కు పూలబొకే లు అందించి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్, రెండు జిల్లాల నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,కోదాటి గోపి, మహేష్, పి. విష్ణు వర్ధన్, నయీం, జన్ను స్వామి, బుదారపు శ్రీనివాస్, భాస్కర్, రాజేంద్ర ప్రసాద్, సతీష్, జనార్ధన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఎమ్మెల్యే పర్యటన

**కేసముద్రం/ప్రజాపక్షం:** శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ పర్యటించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలకు ఎమ్మెల్యే మురళీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు హాజరైన క్రీడాకారుల మధ్య కేక్ కట్ వేం నరేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు అల్లం నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు ఎర్రగడ్డ నుండి బ్రహ్మంగారి తండా వరకు, ఆదర్శ కాలనీ నుండి వెంకటగిరి రోడ్డు వరకు నిర్మించే రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ముస్లింలకు షాదీఖానా నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు దస్రు నాయక్, ఆర్టీఏ సభ్యులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ ఆయూబ్ ఖాన్, వసంతరావు, యాదగిరి, వీరన్న, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్, చిలువేరు సమ్మయ్య గౌడ్, కదిర సురేందర్, తదితరనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదు

టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్
రజనీకాంత్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక చిల్ల రాజకీయాలు చేస్తూ కవ్వింపు చర్యలకు తెర లేపుతున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ కందుకూరి రజనీకాంత్ అన్నారు. శుక్రవారం 56వ డివిజన్ కాంతయ్యనగర్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ సందర్భంగా డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలపుతూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను కొందరు అక్కసుతో ఉద్దేశపూర్వకంగా చింపి తొలగించారన్నారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక ఇటీవల వలస వచ్చిన కొందరు వలసవాదులు ఈ దుశ్చర్యకు ఒడికట్టారని ఆరోపించారు. మూడు తరాలుగా కాంగ్రెస్‌లో కష్టపడి కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ కోసం పనిచేస్తున్న మాపై స్వార్థంతో పార్టీలో చేరిన వలసవాదుల అరాచకాలు కార్యకర్తలు గమనిస్తున్నారన్నారు. డబ్బు అహంకారంతో దళితులను రాజకీయంగా అణచివేయాలని చూస్తే డివిజన్ ప్రజలు తరిమికొట్టే పరిస్థితి వస్తుందన్నారు. దౌర్జన్యంగా ఫ్లెక్సీలు చింపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి రాజకీయ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి రెచ్చగొట్టే పనులతో స్థానికంగా శాంతి భద్రతలకు ఇబ్బంది కలుతుందన్నారు. పోలీసులు ఫ్లెక్సీలు చింపిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిన్నారపు రాజు, కందుకూరి మహేందర్, శ్రీనాథ్, కందుకూరి ప్రవీణ్, మహేష్, గొర్రె సతీష్, గిన్నారపు చందు, ఇమ్మడి కర్ణాకర్, ఇమ్మడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటి సావిత్రి వర్ధంతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**సినీ నటి స్వర్గీయ కొమ్మ రెడ్డి సావిత్రి వర్ధంతిని పురస్కరించుకొని ఆమె సేవలు, నటనా ప్రతిభను స్మరించుకోవడం ప్రతి కళాభిమాని కర్తవ్యమని, తెలుగు సినీ పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహానటి సావిత్రి తన సహజ నటనతో కోట్లాది ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. నాటి పాలకులు, కళాకారులను ఆదరించకపోయినా, ప్రజల మద్దతుతోనే ఆమె శిఖరస్థాయికి ఎదిగిన విషయం చరిత్రకు సాక్ష్యం. నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన సావిత్రి జీవితం, కళాప్రయాణం ప్రజాస్వామ్యంలో ప్రతిభకే స్థానం ఉంటుందన్న సత్యాన్ని గుర్తు చేస్తుంది. ఆమె స్మృతి శాశ్వతంగా నిలిచేలా ప్రభుత్వాలు, పాలకులు సినీ కళాకారుల సంక్షేమంపై నిజమైన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సినీనటి కొమ్మారెడ్డి సావిత్రి వర్ధంతిని పరిష్కరించుకొని జరిగిన పలు సమావేశాలలో పలువురువ్యక్తులుప్రతిపక్షంఈసందర్భంగాగుర్తు చేశారు.

## డిస్నీల్యాండ్‌లో వైభవంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు




**ప్రజాపక్షం/ఆత్మకూరు :** దామెర మండలం ఓగులపూర్ గ్రామంలోని డిస్నీల్యాండ్ హై స్కూల్‌లో శుక్రవారం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు కనుల పండుగగా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముందుగా 850 మంది విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో నిర్వహించిన మార్చ్ పాస్ట్ అతిథులను ఎంతగానో అలరించగా, అతిథులచే ప్రశంసలు అందుకున్నది. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల వ్యవస్థాపకులలో ఒకరైన దయ్యాల సదయ్య మాట్లాడుతూ పాఠశాల స్థాపన నుండి ఇప్పటివరకు ఎదుర్కొన్న వ్యయప్రయాసలు, సాధించిన విజయాలు, ప్రత్యేకతలు మరియు విద్యావిధానాన్ని వివరించారు.2001 సంవత్సరంలో 190 మంది విద్యార్థులతో ప్రారంభమైన డిస్నీల్యాండ్ హై స్కూల్, నేడు 850 మంది విద్యార్థుల స్థాయికి ఎదిగి, 2025 నాటికి 25 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సి.సతీష్ బాబు ఏసీపీ, పరకాల, బొక్క సంజీవరెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి, హనుమకొండ,తిరుపతి, డీఎస్పీ (అసెంబ్లీ, హైదరాబాద్),ఎల్. రాజేష్,దామెర మండల విద్యాధికారి,కె. అశోక్, సబ్ ఇన్స్పెక్టర్, దామెర పాల్గొన్నారు.ఏసీపీ స తీష్ బాబు, బొక్క సంజీవరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో ఇష్టంతో కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు..సిల్వర్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య,బాలుగు లక్ష్మీనివాసం డైరెక్టర్స్ బి. శోభారాణి, డి. రాకేష్ భాను, డి. దినేష్ చందర్, కుటుంబ సభ్యులు డాక్టర్ పవన్, విజయలక్ష్మి , మౌనిక, కావ్య, మీనా, శ్రీలత, శ్రావణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ

**ప్రజాపక్షం/నెక్కొండ:**మండలంలోని పత్తిపాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావుడ్యా సౌమ్య, ఉప సర్పంచ్ పసునూటి యాకయ్య చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా మహిళలందరూ సమానత్వంతో ఒకే రంగంలో ఉన్న చీర ధరించడం ద్వారా ఐక్యతను చాటుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని గ్రామ మహిళలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెన్నెల గ్రామ సంఘం అధ్యక్షురాలు ఈదునూరి రమ, కార్యదర్శి చాగంటి లింగమ్మ, సిసి బల్లె కాంతయ్య, వార్డు సభ్యులు లావుడ్య తరుణ్ నాయక్, బానోతు విజేందర్, ముఖ్య నాయకులు బోడ లక్ష్మణ్, లావుడ్య మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషపై ఆర్‌టిసి అధికారుల నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/నెక్కొండ:**రోజు రోజుకు దిగజారిపోతున్న తెలుగుభాష స్థితిపై తెలుగు భాషాభిమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా రవాణా సంస్థల్లో సైతం తెలుగు భాషను గౌరవించకపోవడం, అచ్చుతప్పులతో బోర్డులు ఏర్పాటు చేయడం బాధాకరంగా మారింది. ఇటీవల వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ఎస్‌బిఐ బోర్డుపై తెలుగులో అచ్చుతప్పులు వెలుగులోకి రాగా, తాజాగా వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో మరో ఘోర నిర్లక్ష్యం బయటపడింది. రైల్వే స్టేషన్‌కు సమీపంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో 9వ నెంబర్ ప్లాట్‌ఫారంపై నెక్కొండకు వెళ్ళే బస్సుల జాబితాలో మండలంలోని పెద్ద కొరుపోలు గ్రామాన్ని తప్పుగా పెద కొరపల్లి గా బోర్డుపై ప్రదర్శించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఆ పేరు గల గ్రామం నెక్కొండ మండలంలోనే కాకుండా, వరంగల్ జిల్లాలోనూ ఎక్కడా లేకపోవడం గమనార్హం. తప్పు సమాచారంతో బోర్డులు ఏర్పాటు చేయడం వలన కొత్తగా వచ్చే ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఇది కేవలం అచ్చుతప్పు మాత్రమే కాదు, తెలుగు భాషపై ఆర్‌టిసి అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ప్రజల సౌకర్యం కో సం పనిచేయాల్సిన ఆర్‌టిసి సంస్థలో ఇలాంటి తప్పిదాలు చోటు చేసుకోవడం సిగ్గుచేటని భాషాభిమానాలు మండిపడుతున్నారు. తెలుగు రాష్ట్రంలో ఉండి తెలుగు భాషకే తూట్లు పొడిచేలా వ్యవహరించడం అధికారుల బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

## గొర్రెలకు నట్టల మందుల పంపిణీ

**ప్రజాపక్షం/ భీమదేవరపల్లి:** భీమదేవరపల్లి మండలంలోని మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో శుక్రవారం నాడు గొర్రెలకు నట్టల మందులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి హాజరై రైతుల గొర్రెలకు నట్టల మందులు పంపిణీ చేశారు. పశు వైద్యశాల డాక్టర్ మాలతి రెడ్డి రైతులందరూ తమ గొర్లకు నట్టల మందులు వేసి గొర్రెల ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**తెలంగాణ ప్రగతి పథంలో తనదైన ముద్ర వేస్తూ, గౌరవ ముఖ్యమంత్రి గారికి అండగా ఉంటూ, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నదార్శనిక నాయకులు శ్రీ వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులు ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ గారు మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, మన ప్రాంతంలో పుట్టి, ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రి సలహాదారుగా ఎదగడం మహబూబాబాద్ జిల్లాకే గర్వకారణమన్నారు. జిల్లా ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా వేం నరేదర్‌రెడ్డికి ఉండాలని, మరెన్నో ఉన్న పదవులు అలంకరించి తెలంగాణ రాష్ట్రానికి, మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, ఘనపురపు అంజయ్య, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు,సర్పంచ్లు, ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయి 101వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** జాతీయ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా లో మాజీ ప్రధాని, భారతరత్న రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజ్‌పేయి 101 వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి ,కేకు కట్ చేసి ఘనంగా బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ వాజ్‌పేయి ఆదర్శప్రాయమైన నాయకత్వానికి పాలన పట్ల ఆయన విలక్షణమైన విధానాన్ని సమ్మిళితత్వంతో భావజాలాన్ని సమన్వయం చేయడం, కరుణతో దృఢత్వం, ప్రజాస్వామ్య సంయమనంతో జాతీయతను సమన్వయం చేయడం గుర్తింపుగా సుపరిపాలన దినోత్సవంగా జరుపుకున్నామన్నారు.భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, చిదురాల రమేష్, గండు సారయ్య, జిల్లా నాయకులు, దొంగల వేణు, రఘు ప్రదీప్ రెడ్డి, బొజ్జపురి పృథ్వీరాజ్,ములుగు సంపత్, కాలేరు వికాస్, బొల్లంపల్లి శ్యామ్,సింగం రాజేందర్,దొంగల రాణా ప్రతాప్, తాళ్లపల్లి కుమార్, మాడుగుల అజిత్,చొప్పరి నవీన్, మధుకర్ మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ వాకర్‌గా గోపాల్ రెడ్డి




**ప్రజాపక్షం / హనుమకొండ టౌన్ :** సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు జంగా గోపాల్ రెడ్డి, వాకర్స్ జిల్లా 303 పక్షాన ఇటీవల 2025 డిసెంబర్ 20,21 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించిన 34వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో భారత దేశ నలుమూలల నుండి విచ్చేసిన వాకర్స్ అసోసియేషన్ లతోపాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ విశాఖపట్నం కేంద్రంగా వాకింగ్ పోటీలు నిర్వహించగా వాకర్ జంగ గోపాల్ రెడ్డి 70సంవత్సరాలు ఆపై వయస్సు సమూహంలో వాకింగ్ పోటీల్లో పాల్గొనగా బెస్ట్ వాకర్ గా గుర్తించి కన్వెన్షన్ లో అంతర్జాతీయ అధ్యక్షురాలు వాకర్ ప్రభావతి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. అంతేకాకుండా ఈ అంతర్జాతీయ కన్వెన్షన్ లో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ ను బెస్ట్ క్లబ్ గా మరియు ఉత్తమ సేవా క్లబ్ గా గుర్తించి రూ.10,000 రూపాయలు క్యాష్ అవార్డు ను కూడా అందించడం ఆనందంగా ఉందని తెలియజేశారు.

## హోటల్ అశోకలో వసంతోత్సవాలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ట్రైసిటీ నడిబొడ్డున ఉన్న హోటల్ అశోకా ఇప్పుడు 40 ఏళ్ల వసంతోత్సవాలు జరుపుకుంటోంది.. ఓరుగల్లు సంస్కృతి సంప్రదాయాలతో అతిథి సేవలో హోటల్ అశోకా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. దేశాధినేతలు, ప్రధానులు, పలువురు ముఖ్యమంత్రులు, మంత్రులు ఉన్నతాధికారులు.. రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక మంది ఈ హోటల్‌లో ఆతిథ్యం పొందినట్లు అశోకా యాజమాన్యం పేర్కొంది. పరిశుభ్రతే పరమావదిగా, రుచి శుచికరమైన భోజనం, విలాసవంతమైన గదులకు చిరునామా హోటల్ అశోకా అని.. ఓరుగల్లు ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు, ఆలయాలు దర్శించుకోవాలంటే.. హనుమకొండకు రావాల్సిందేనని.. హోటల్ అశోకా ఆతిథ్యం పొందాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 16 నుండి 31 వ తేదీ వరకు రూమ్ బుకింగ్, ఫుడ్, లిక్కర్లపై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన అలంగీర్ మస్జిద్ కమిటీ

**ప్రజాపక్షం/రాయపర్తి:**నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గారే సహేంద్ర బిక్షపతిని మండల కేంద్రంలోని ఆలంగీర్ మస్జిద్ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎల్లవేళలా ముస్లిం సోదరులకు అండగా ఉంటానని మస్జిద్ అభివృద్ధికి పాల్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ సదర్ సాబ్ అంజద్ ఖాన్, మైనార్టీ మండలాధ్యక్షులు అప్రోజ్ ఖాన్, మౌజాన ఫిరోజ్‌ఖాన్, నయాబ్ సదర్ గౌస్ ఖాన్, మాజీ సదర్ మొహమ్మద్ నహీం, మైనారిటీ సోదరులు ఎస్‌కె రఫీ, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ మైను, యూసఫ్ ఖ ఆన్, ముస్లిం సోదరులు, యువకులు పాల్గొన్నారు.

# లాల్ సలాం భారత దేశ గడ్డపై సిపిఐకి వందేళ్లు పూర్తి

## 18 జనవరి 2026 ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ



**ప్రజాపక్షం/సంగారెడి:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ 101 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ ఆద్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం పై సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ వి.ప్రకాష్‌రావు ఆరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఎ రహెమాన్ అద్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు అనురాద ఆద్వర్యంలో సిపిఐ సంగారెడ్డి పట్టణ కార్యాలయం మార్క్స్ నగర్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ బస్తీ పెద్దలు అక్తర్ బి.భూమయ్య, శోభ గౌడ్ లా చేతుల మీదుగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎండి మహబూబ్ ఖాన్ అద్యక్షత వహించారు. జహిరాబాద్ సిపిఐకార్యాలయంలో జిల్లా కార్యదర్శి, జలాలోద్దీన్, నారాయణ ఖేడ్ సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్‌లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. ప్రకాశ్‌రావు మాట్లాడుతూ ఈ రోజు మనందరికి అత్యంత గర్వకారణమైన చారిత్రాత్మికమైన రోజు 1925 లో స్థాపించబడిన బారత కమ్యూనిస్టు పార్టీ (సీపిఐ) ప్రజల కోసం సాగించిన వందేళ్ల పోరాట గాథను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన స్వతంత్ర్య పోరాటంలో సిపిఐ కీలక పాత్ర ఫోషించింది. అనేక మంది కమ్యూనిస్టు నేతల కార్యకర్తలు జైళ్లు పాలయ్యారు. హింసను భరించారు. ప్రజల విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. సిసిఐ ఎల్లప్పుడు కార్మికుల హక్కుల కోసం, రైతుల భూమి, నీరు ,ఉపాది, కోసం , కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కోసం ,సామాజిక న్యాయం లౌకికత్వం ,జాతీయ ఐక్యత కోసం అదమరిచిని పోరాటం చేసిందిన తెలిపారు. కుల, వివక్ష, మత విబేదాలు, ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా సీపీఊ నిరంతర తన గొంతెత్తిందన్నారు. ప్రతి పౌరుడు గౌరవంగా జీవించాలని లక్ష్యంతో ఈ పార్టీ పని చేస్తోందని తెలిపారు.ఈ రోజు కూడా సిపిఐ .ఈ చారిత్రాత్మక సందర్భంలో మనమందరం ప్రతిజ్ఞ చేద్దాం, సిపీఐ మరింత బలోపేతరం చేయాలన్నారు. కార్మికులు రైతులు , మహిళలు, యువత పక్షాన నిలవాలని ,రాజ్యాంగానిన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సమానత్వం ,న్యాయం, సామ్మవాద సమాజం కోసం పోరాడాలని కోరారు. సిపిఐ చిరంజీవి కావాలి కార్మిక వర్గ ఐక్యతకు జై . లాల్ సలాం. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ ,షపి, సహాయ కార్యదర్శి ఎంఏ రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్డీ మహాబూబ్ ఖాన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి. అనురాద, ఎం ఏ ఖాజీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్దన్‌రెడ్డి పట్టణ సమితి సభ్యులు శంకర్, రవి, గౌస్, పీరోజ్, నాయకులు లక్ష్మ ణ్ ,భూమయ్య, ఆక్తర్ బీ రజీయా, యాదమ్మ, జరీనా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బెజ్జంకి:**సిపిఐ శత జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి హజరై పార్టీ జెంఢాను ఆవిష్కరించారు.అనంతరం వారు మట్లాడుతూ వంద సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పండుగ పర్శరాములు,కల్లురి బాలమల్లు,నిశాని శివకృష్ణ,కుంట లక్ష్మ ణ్,దొంతరవేణి మహేష్,గంగుల బాలయ్య,కొమురయ్య,సమ్మయ్య,రాములు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల గ్రామ వార్డు మెంబర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ద్వార సన్మానం



**ప్రజాపక్షం/ కంది:** కంది మండల చెర్యాల గ్రామ వార్డు మెంబర్ లు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రబాకర్ నుసంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరాద్య పూర్వకంగా కలిశాకె, బీఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించిన ఐదు మంద వార్డు మెంబర్ లను చేర్యాల ప్రభాకర్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే సన్మానించారు. గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే దన్యవాదాలు తెలిపారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# గుర్తు తెలియని వృద్ధుడు మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆలయ పరిసర ప్రాంతాల్లో ఓ గుర్తు తెలియని యాచక (73) సంవత్సరాల వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా యాచకుడి గా ఓ వృద్ధుడు సంచారం చేస్తూ ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న యాచకుడు చలి తీవ్రత ను తట్టుకోక, శుక్రవారం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో సమాచారం అందుకున్న పాపన్న పేట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించి, ఆచూకీ కోసం పరిశీలించగా ఎలాంటి ఆచూకీ లభ్యం కాకపోవడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతుడి శరీరంపై నీలం రంగు చొక్క ధరించి తెల్లని గడ్డం కలిగి ఉన్నాడని, మృతుడి నీ గుర్తించిన సంబంధికులు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ 8712657920, మెదక్ రూరల్ సీఐ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.

# నిలిచిపోయిన మిషన్ భగీరథ



**ప్రజాపక్షం/రేగోడ్:**మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది రేగోడ్ మండల కేంద్రంలో ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా అవుతుంది మండల కేంద్రంలోని తాటిపల్లి ఫ్రధాన ట్యాంకుల వద్ద పైప్లైన్ పాడైపోవడంతో నీటి సలిచిపోయింది రేగోడ్ మర్పల్లి వెంకటాపురం కొత్వాల్ పల్లి ప్యారారం పోచారం గజవాడ లింగంపల్లి సిందోల్ కొండాపూర్ జగిర్యాల్ గ్రామాలకు తాగునీరు మూడు రోజులుగా సరఫరా నిలిచిపోయింది దీంతో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు రేగోడ్ లో శుక్రవారం ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేశారు మిషన్ భగీరథ పైప్లైన్ పాడైన్ వాల్ మరమ్మతులు చేసి నీరు అందించాలని ప్రజల కోరుతున్నారు

# ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన మండల నూతన సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు ముఖ్య అతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పడి అత్యధిక గ్రామాల్లో సర్పంచ్ లను గెలిపించారు. బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అది మంచి పద్ధతి కాదన్నారు. మాకు కూడా మాట్లాడటం వచ్చని కానీ మా ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి సహనం పాటిస్తున్నామన్నారు. నిజాంపేట మండలంలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులలో సర్పంచ్ లుగా గెలిచిన వారు, ఓడిన వారు ఇచ్చిన హామీలను అమలు చేసే భాద్యత నాది, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లదని హామీ ఇచ్చారు. ఎమ్మార్వో, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కాలేజి లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికల్లో మెజారిటీ చూపించాలని కార్యకర్తలకు సూచించారు. చల్మేడలో వచ్చే నెలలో జాతర ఉన్నందున చల్మేడ రోడ్డు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కిషన్ రావు కు సూచించారు. మండలంలోని నందగోకుల్ సర్పంచ్ పాతురి భానుప్రకాశ్ రెడ్డి, తిప్పనగుల్ల గ్రామ సర్పంచ్ మంగిలిపల్లి మంజుల, షౌకత్ పల్లి సర్పంచ్ సునీత లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# గిరిజన అశ్రమ పాఠశాల, కాలేజీని సందర్శించిన గ్రంధాలయ చైర్మన్

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల జిల్లెల గడ్డలో ఉన్న గిరిజన అశ్రమపాఠశాల, జూనియర్ కాలేజి, హస్టల్‌ను సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి శుక్రవారం సందర్శించి అక్కడ పిల్లలు పాఠశాలలో నీటి సౌకర్యం లేక వ్యవసాయ బావుల వద్ద స్నానాలు చేయటాన్ని తన దృష్టకి రాగా వెంటనే పాఠశాలను సందర్శించి అ సౌకర్యలను వారకి ఉన్న ఇబ్బందులను ప్రిన్సిపాల్ రాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ20వేల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు ఉన్నప్పటికిని మిషన్‌భగీరథ నీళ్లు రావటం లేదని పాఠశాల అవరణలో ఉన్న బొరు పంపుకు హైండిల్ లేక నీటికి ఇబ్బందుల పడుచున్నారని రాజు తెలిపారు. వెంటనే జిల్లాకలెక్టర్ దృష్టకి నీటి సమస్యను తీసుకెల్లారు. వెను వెంటనే అదనంగా మరో 20వేల నీటి సామర్థ్యం గల ట్యాంకు ఏర్పాటు, బోరురిపేరు, అదరంగా మూడు తరగతి గదులు నిర్మాణం ఏర్పాటు కు కలెక్టర్ అదేశాలు జారీ చేసినట్లు లింగమూర్తి తెలిపారు. నీటీ కొరత విషయంపై జిల్లెగడ్డ, మీర్జాపూర్, భల్లునాయక్‌తండ సర్పంచులు మంత్రి దృష్టిక్కి తీసుకుపోయినట్లు తెలిపారు. త్వరలోనే మిషన్ భగీర్థ నీళ్లు తెప్పిస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ని యోజకవర్గ ఇంచార్చి కిశోర్, జైభీం సైనిక్ దళ్ దుంద్ర సుమన్ లు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/హత్నూర:**హత్నూరా మండలంలోని ముచ్చర్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బేగరి యాదగిరి గురువారం నాడు తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితిఆద్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్బంగా నర్సాపూర్ అద్యక్షులు మీనంపల్లి, శ్రీశైలం, మాట్లాడుతూ సర్పంచ్ బేగరి యాదగిరి పైన ఉన్నటువంటి ప్రేమ తో ఊరిలో ఉన్న ప్రతి ఒక్కరు ముచ్చర్ల గ్రామంలో ఉన్నటువంటి యువకులు గ్రామ పెద్దలు ,మహిళలు అందరూ కలపి కట్టుగా ప్రతి ఒక్కరు. వారికి ఓటు వేసి గెలిపించుకున్న గ్రామస్థులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ శ్రీకాంత్ యువకులు నర్సింలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ కీలక సమావేశం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ సిఎం కెసిఆర్ మాజీ మంత్రులతో శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. పాలమూరు,రంగారెడ్డి, ఉమ్మడిమహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల మాజీ మంత్రులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా నాలుగు జిల్లాలోని పెడింగ్ ప్రాజెక్టులపై నెల 29 నుండి నిర్వహించే అసెంబ్లీ సమావేశాలలో అనుసరించాల్సిన వ్యూహాలపై మాజీ మంత్రులు కెటిఆర్,హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, సబిత ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లతో సమాలోచనలు జరిపారు. అలాగే మూడు జిల్లాలో నిర్వహించే బహిరంగ సభల ఏర్పాటుపై చర్చించినట్లు సమాచారం

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/ సదాశివపేట :** నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ మంజీరా సమైఖ్య రాష్ట్ర అద్యక్షులు తుమ్మల పల్లి వృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 23 తేదిన జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని అదికారులకు ప్రజా ప్రతినిదులకు రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. రైతులు పంట నష్టపోయి చాలా దీనస్థితిలో ఉన్నారు. కాబట్టి పంట నష్టం ఎకరానికి రూ20 వేలు కేంద్ర ప్రభుత్వాలకు రైతులకు పంట నష్టం ఇచ్చి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ పనముట్లు 90 శాతం సబ్సిడీపై రైతులకు అందించాలని వచ్చే ఖరీష్, సీజన్ కు విత్తనాలకు సబ్సిడీ ఇవ్వాలన్నారు. చెరుకు పంటకు టన్నుకు 6వేలు గిట్టబాటు దర కలిగించాలని దరణితో జరిగిన అవకతకలు వెంబడి పరిష్కరించి రైతులను ఆదుకోవాలని జొన్నలు , ఎకరానికి 20 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వెంట్రావు ,జైపాల్ ,మణేయ్య, కుమాక్ రవీందర్ లు పాల్గొన్నారు.

# మైసమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/రేగోడ్:**మండల కేంద్రంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రేగోడ్ మైసమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిరు అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కెటిఆర్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారుఆహ్వానించారు.

# 7, 28న తెలంగాణ రాష్ట్ర జూనియర్ జూడో పోటీలు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి జూడో పోటీలు వరంగల్‌లోని కెమిస్ట్ భవన్ నందు పోటీలు నిర్వహించబడునని తెలంగాణ జూడో అసోసియేషన్ అధ్యక్షులు భైరబోయిన కైలాష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడోలో పాల్గొనే క్రీడాకారులు జనన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఒరిజినల్ వెంట తీసుకొని రావాలని జూనియర్ విభాగంలో పాల్గొనే బాలబాలికలు 2006 నుండి 2011 సంవత్సరంలో మధ్యలో జన్మించి ఉండాలని జూనియర్ బాలుర విభాగంలో 55, 60, 66, 73, 81, 90, 100, 100 కెజిలు, జూనియర్ బాలికలు 44, 48, 52, 57, 63, 70, 78, 78 కెజిలు ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర



జూనియర్ జూడో పోటీలు డిసెంబర్ నెల 27, 28 తేదీలలో వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అంతర్ జిల్లాల జూనియర్ జూడో పోటీలు వరంగల్ నగరంలోని కెమిస్ట్రి భవన్ పోచ్చమైదాన్ నందు జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజనం ఉచిత వసతి, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికేట్‌తో పాటు మెడల్స్ ఈ రాష్ట్ర స్థాయి క్రీడలలో మంచి ప్రదర్శన అందించిన క్రీడాకారులకు బాలురకు ప్రతాపరుద్ర అవార్డు బాలికలకు రాణి రుద్రమాదేవి అవార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జనవరి 23 నుండి 26 తేదీల్లో నేతాజి ఇండోర్ స్టేడియం కలకత్తా నందు జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ మహానగర పాలక సంస్థ 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, వరంగల్ క్రీడా మండలి అధికారి బి అనిల్, హ్యాండ్ బాల్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్, తెలంగాణ జూడో అసోసియేషన్ బాధ్యులు సిహెచ్ సోమరాజు, దుపాకి సంతోష్ కుమార్, కోచ్ జె లింగమూర్తి, చుక్కా రామకృష్ణ, రాము, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవలో తిమ్మాపురం తేజం

### జవాన్ పరికి దీపక్ కు ఘన సన్మానం

ప్రజాపక్షం/సంగెం :చిన్నతనం నుంచే దేశమంటే అపారమైన ప్రేమను పెంచుకుని, దేశ రక్షణే లక్ష్యంగా కష్టపడి బిఎస్ఎఫ్ జవాన్ గా ఎంపికై యువతకు ఆదర్శంగా నిలిచారు మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన పరికి దీపక్. సెలవుపై స్వగ్రామానికి వచ్చిన జవాన్ దీపక్ ను గురువారం పులి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. తిమ్మాపురం గ్రామానికి చెందిన పరికి శ్రీనివాస్, ప్రేమమణి దంపతుల చిన్న కుమారుడు దీపక్, మట్టిలో మాణిక్యం లాంటివాడని కొనియాడారు. తన గురువులు, సోదరుడి ప్రోత్సాహంతో దృఢ సంకల్పంతో శ్రమించి బిఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఒరిస్సాలో విధులు నిర్వహిస్తూ, దేశ రక్షణ కోసం తల్లిదండ్రులను, కుటుంబాన్ని, ఊరును వదిలి సరిహద్దు భద్రతా దళంలో సేవలు అందిస్తున్న దీపక్ సేవలు వెలకట్టలేనివని అన్నారు.

## నట్టల నివారణ మందులు

ప్రజాపక్షం/కొడకండ్ల: గొర్రెలు, మేకల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల నివారణ మందును తప్పనిసరిగా వేయించాలని లక్ష్మ కృపల్లి సర్పంచ్ పస్మటింటి పరుశరాములు అన్నారు. మండలంలోని లక్ష్మ కృపల్లి గ్రామంలో 450 గొర్లకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ రహమాన్, పవువైద్య అధికారులు, గ్రామ రైతులు, గొర్రెల మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే ధ్యేయంగా ముందుకు వెళ్లాలి

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ప్రజాపక్షం/దామెర:ప్రజా సేవే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుర్గంపేట, ఊరుగొండ, పసరగొండ, ల్యాదెళ్ల, వెంకటాపూర్, కొగిల్వాయి గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీచేసి ఓటమి చెందిన సర్పంచ్, వార్డుసభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, ఎన్నికల్లో ఓటమి చెందిన ప్రజలు పట్ల బాధ్యత తగ్గదన్నారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామాల భివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కలిసి కట్టుగా పనిచేయాలని, రాబోయే రోజుల్లో మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ఫలితాలను ఆత్మ పరిశీలన చేసుకొని భవిష్యత్‌లో మరింత బలమైన విజయానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, బీఆర్ఎస్ నాయకులు పోలం కృపాకర్‌రెడ్డి, దామెరుప్పుల శంకర్, ఆలేటి రాజమౌళి, ముదిగొండ కృష్ణమూర్తి, జంగిలి బాబు, పున్నం సంపత్, కన్నెబోయిన రమేశ్, గోగుల సత్యనారాయణరెడ్డి, గరిగె కృష్ణమూర్తి, గండు సుదర్శన్‌గౌడ్, జన్ను సాంబయ్య, రాజు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా బుట్టాయిగూడెం అభివృద్ధి పనులు



ప్రజాపక్షం/కన్నాయిగూడెం:మంత్రి సీతక్క ఆదేశాలతో డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్, యువనేత సూర్యల చొరవతో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో కన్నాయిగూడెం మండల మేజర్ గ్రామ పంచాయతీ బుట్టాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన జాడి రాంబాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 8వ వార్డు ఉన్న పాడుబడిన రోడ్లను దోజర్ తో చెట్లను తొలగించారు. అలాగే మంత్రి సీతక్క చొరవతో బుట్టాయి గూడెం పశువులకు నట్టల మందులను వైద్యాధికారి అబ్బులక్ష్మి చేత కుమ్మరి పెద్ద వెంకటయ్య, దుఉర్గయ్య, రాములు, సత్యంల పశువులకు అందించారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి దంపతులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన అడ్వకేట్ జనరల్‌కు దేవాదాయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మట్వాడ సిఐ కరుణాకర్ ఉన్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో సౌత్ సెంట్రల్ రైల్వే సిసి, సిఎం ఇతి పాండే తదితరులు ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు సౌకర్యం ప్రసాదాలు తదితర ఏర్పాట్లు దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్‌రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు.

# వెలుతుర్లపల్లి సర్పంచ్ శారదకు ఘన సన్మానం

ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) : ఇటీవల జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన వెలుతుర్లపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహనరావు లకు శారద పూర్వ విద్యార్థులయిన స్నేహితులు ఘనంగా సన్మానించారు. జిల్లాలోని మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986 87 సంవత్సరం పదో తరగతి వరకు ఆమె చదువుకోవడంతో అప్పటి బ్యాచ్ కు చెందిన సహచర విద్యార్థులు అందరూ కలిసి కలివిడిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా శారద స్నేహితులు మాట్లాడుతూ బొజ్జా శారద మొదటి నుండి చదువులతో పాటు క్రీడలలోనూ మెండుగా రాణించేదని స్నేహితులు తెలిపారు. అంతేకాకుండా ఆమె స్నేహానికి అత్యంత విలువనిస్తూ తోటి మిత్రుల కష్టాలను గుర్తిస్తూ వారి అవసరాలకు తగ్గట్టుగా మెలుగుతూ ధైర్యంగా ఉండాలని హితబోధ చేసే వారిని పేర్కొన్నారు. చిన్నప్పటినుండి ప్రజలకు ఏదో రకంగా సేవ చేయాలనే తపనతో ఆమె ఆలోచనలు ఉండేవని అందుకు అనుగుణంగానే ఈరోజు గ్రామ సర్పంచ్ గా గెలిచి ప్రజలకు సేవ చేసే అదృష్టం శారదకు దక్కిందని



స్నేహితులు ఆనందపడ్డారు. ఇంకా మున్ముందు కూడా రాజకీయాలలో అత్యున్నత పదవులు అధిరోహించి ప్రజలలో మంచి పేరు తెచ్చుకొని ప్రజాసేవ కోసం పాటుపడాలని స్నేహితులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను పూలమాల బొకేలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి మిత్రులు మొర్తల.సిద్దారెడ్డి, ముమ్మిడి.రాంబాబు,నలుకుర్తి.వెంకటలక్ష్మి ,గూడపాటి. కనకదుర్గ,సోమ.లీలావతి, బొజ్జ. సావిత్రి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు అందజేసిన పైడిపెల్లి

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : హన్మకొండ జిల్లా మోడరన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ జిల్లా కబడ్డీ క్రీడాకారులు 12 మందికి క్రీడా దుస్తులు అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో ఆడాలని విద్యారంగంలో కూడా ముందుండాలని అన్ని రంగాలలో రాణించాలని కబడ్డీ క్రీడాకారులకు మంచి క్రీడ ప్రతిభ కనబరచాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్ మోడరన్ కబడ్డీ క్రీడల్లో ఈ నెల 26,27,28 తేదీలలో జరగబోయే రాష్ట్ర క్రీడల్లో మంచి క్రీడ నైపుణ్యాన్ని కనబరచాలని జాతీయ స్థాయికి ఎదగాలని ఎక్కడున్నా క్రమశిక్షణ నేర్చుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాడ్రన్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్, జిల్లా కోశాధికారి సాతుర్ చంటి, సహాయ కార్యదర్శులు చాగంటి వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## కనకరాజును సత్కరించిన ఎఫ్డిసి మాజీ చైర్మన్

ప్రజాపక్షం/గజ్వేల్:గౌరారం సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కనకరాజు గౌడను శుక్రవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని విమర్శించారు. వర్గల్ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ కడపల బాల్రెడ్డి, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, నేతలు లక్ష్మారెడ్డి, కొండల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్, రజిత, కరుణాకర్ గౌడ్, యాదగిరి, శేఖర్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రం గౌడ్, అశోక్, పర్వతాలు, మహిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు గౌడ్, భాస్కర్ గౌడ్, వీరేశం, రామచంద్రం, లక్ష్మారెడ్డి, రామకృష్ణ, కనకయ్య, కనకరాజు, భాస్కర్, వెంకట్ గౌడ్, మనోహర్ గౌడ్, నవీన్ రెడ్డి, నవీన్ గౌడ్, రాంరెడ్డి, యశ్వంత్, సాయి, గణేష్, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలను మనమందరం ఐక్యతో జరుపుకోవాలి

ప్రజాపక్షం/ సంగారెడ్డి :క్రిస్మస్ వేడుకలను మనమందరం ఐక్యతో జరుపుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ,టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పిలుపు నిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మెథాడిస్టు చర్చ్ సంగారెడ్డి రాక్ చర్చ్ హూసన్న చర్చ్ సౌందర్య సీయోను చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ,పాస్టర్ లతో కలిసి క్రిస్మస్ కేక్ ను వారికి క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు స్మరించుకుంటే శాంతి,ప్రేమ ,సోదరభావం, సందేశాన్ని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలనుజరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచం మొత్తం క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటుందని గుర్తు చేశారు. క్రీస్తు బోధనలు



ఆచరించిన విదానం మనకు ఎంతో ఉపయోగమని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్‌రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు ,చింతా సాయినాథ్, జీవి శ్రీనివాస్ ,విష్ణు, అశ్విని ,రామప్ప. అజ్జు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్రిష్టియన్ కో ఆర్డినేటర్ మధు, నాయకులు కూన సంతోష్, చర్చి ప్రతినిధులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం

ప్రజాపక్షం/ పటన్ చెరు :క్రీస్తు శాంతి సందేశం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ పరిదిలోని బ్యాలా ఎంపీ చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వికలాంగులు నిత్యావసర సరుకులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రేమ , దయ, క్షమా, గుణాలు, క్రీస్తు చూపిన మార్గమని నీలం మధు, ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు ఎస్ఎంఆర్ యువ సేన సభ్యులు పాల్గొన్నారు.

## పశువుల్లో నట్టల నివారణకు మందు వేయించాలి

సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి : ప్రజాపక్షం/మహాదేవపూర్ : పశువుల్లో నట్టల నివారణకు రైతులు మందు వేయించాలని కుదురుపల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి సూచించారు. శుక్రవారం గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు నట్టల మందు వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు నట్టలు ఉండడం వల్ల పశువులు శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం,అనారోగ్యం బారిన పడడం వంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. ఎప్పటికప్పుడు పశువులను జాగ్రత్తగా గమనిస్తూ వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కస్తూరి,నాగభూషణం, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిని కలిసిన వార్డు మెంబర్

ప్రజాపక్షం/దేవరుప్పుల : మండల కేంద్రంలో నూతన రెండవ వార్డు మెంబర్‌గా ఎన్నికైన వేల్పుల అలేఖ్య ఉమేష్‌లు పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు హను మాండ్ల ఝాన్సిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించాలని వారు ఎమ్మెల్యే, టీపీసీసీ వైస్ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా అధ్యక్షుడు ధర్మారెడ్డి, నాయకులు పాండు, కృష్ణ, ఉప్పలయ్య, రమేష్, గంగరాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/వేలేరు : ప్రపంచ మానవాళికి ప్రేమ, కరుణ, దయ ఉండేవిధంగా ప్రభువైన ఏసుక్రీస్తు తనమరణం ద్వారా చాటిచెప్పి మహోన్నతుడయ్యాడని అతని మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని వేలేరు సర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.గురువారం ప్రపంచవ్యాప్తంగా ప్రభువైన ఏసుక్రీస్తు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకునే కార్యక్రమంలో భాగంగా వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో క్రైస్తవ దేవాలయాలలో క్రైస్తవ మతగురువుల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజాకార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొని దైవారాధనలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు బిల్ల యాదగిరి,మరిజె అనితసర్పంగా రావు, హనుమకొండ మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మతగురువులు ఫాదర్‌లు ఎర్ర కిరణ్,జాయ్‌చంద్, సిస్టర్లు ఆలిస్, జోస్పిన, రజిత,రజిని, దివ్య,ఉపదేశి గద్దమీది సంపత్, పాస్టర్లు గూడూరి సంపత్, కుమార్ క్రైస్తవ సంఘస్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన గ్రామస్థులు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామ నూతన సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్‌ను, వార్డు మెంబర్లను గ్రామస్తులు కొప రపు ఉప్పలరెడ్డి, ఉమ్మెత్తల అనంతరెడ్డి, వంచ కృష్ణారెడ్డి, తదితరులను శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చల్ల మైపాల్‌రెడ్డి, వంచ నరసింహారెడ్డి, లింగాల శ్యాం సుందర్‌రెడ్డి, ఏంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/టేకుమట్ల : పేదకుంటుంబాలకు ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సిఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని 58 కళ్యాణలక్ష్మీ చెక్కులను చిట్యాల రైతు వేదిక లో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద,మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.కళ్యాణలక్ష్మీ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరం అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందజేస్తామని మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మీ ,మండల పార్టీ అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,నూతన సర్పంచ్‌లు,అధికారులు,నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే సిఎం లక్ష్యం

### కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/గణపురం : పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సిఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అధ్యక్షతన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కావటి రజిత రవీందర్, విడిదేనేని శ్రీలత అశోక్, ఇంజపెల్లి శ్రీనివాస్, ఎలుకపల్లి రమేష్, పూజారి రాజేందర్, చింత కుంట్ల సునీత శ్రీనివాస్, అంబాల లక్ష్మి సాంబయ్య, ముప్పిడి నాగరాజు, తహాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఉప సర్పంచ్ కృష్ణ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచులు కృషిచేయాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

ప్రజాపక్షం/భూపాలపల్లి : జిల్లావ్యాప్తంగా బిజెపి నుండి గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా నూతనంగా గెలిచిన సర్పంచులు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సూచించారు. శుక్రవారం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులను ఘన విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై అభ్యర్థులను సన్మానం చేశారు. అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు బీజేపీపై పెట్టిన నమ్మకమే ఈ విజయానికి నిదర్శనమని, ఇది పార్టీ కార్యకర్తల కష్టానికి లభించిన ఫలితమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధికి పునాది అని,స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రజల సమస్యలను నేరుగా గుర్తించి పరిష్కరించే కీలక పాత్ర పోషిస్తారని ఆమె తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి, పారదర్శకంగా అమలు చేయడంలో ముందుండాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ,అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో బీజేపీని మరింత బలోపేతం చేయవచ్చని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజయం ఆరంభమే తప్ప అంతిమం కాదని, గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, చదువు రామచంద్రారెడ్డి, కన్నం యుగదీశ్వర్, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి, రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాయరాకుల మొగిలి, రాష్ట్ర నాయకులు బట్టు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, తాడికొండ రవి, కిరణ్, వివిధ మోర్చ అధ్యక్షులు, జిల్లా నాయకులు, వివిధ మండలాధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికలలో

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి

ప్రజాపక్షం/భూపాలపల్లి : రానున్న భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ కటకం జనార్దన్ అధ్యక్షతన భూపాలపల్లి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ మరియు భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పిల్లలమర్రి శారద నారాయణ, సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న మున్సిపాలిటీ ఎన్నికలే ప్రధాన అజెండాగా, ప్రతి వార్డు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, బుర్ర రమేష్, భరత్ కుమార్, నూనె రాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మద్దులపల్లి నూతన సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మద్దులపల్లి సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఎల్పుల సరిత మరియు వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం మంత్రిని శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన పాలకవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం నూతన సర్పంచ్ సరిత, వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికైన పంచాయతీ నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించనున్నట్లు మంత్రి వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బన్సోడ రామారావు, మద్దులపల్లి సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు సంతోష్, తేజస్విని, శ్రావణి, దేవిక, వెంకటేష్, మనక్క, శ్రీజ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రజాపక్షం/దేవరుప్పుల : మండలంలోని పెద్దమడూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి రాములు తల్లి బీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం బీరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, పల్లా సుందర్‌రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉమేష్, సర్పంచ్ గిరి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గ్రీన్‌వుడ్ విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/మహదేవపూర్ : మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు అండర్ 14 ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్‌వుడ్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ అకుతోట రాజ్ కుమార్.విద్యార్థులను అభినందించారు.ఈ నెల 23వ తేదీన హన్మకొండలోని హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన అండర్ ఖోఖో బాలుర,బాలికల పోటీలలో బాలుర ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రశాంత్,బాలికలలో అక్షర రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఈ నెల 29,30,31 తేదీలలో వికారాబాద్ తాండూర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక,శారీరక ధృఢత్వానికి తోడ్పడతాయని అన్నారు.విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యయులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### డిఎస్పీ సూర్యనారాయణ

ప్రజాపక్షం/మహదేవపూర్ : సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ సూర్యనారాయణ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోన్‌కాల్స్,వాట్సప్ లింకులు, లాటరీలు, కెవైసీ పేరుతో వచ్చే మస్సేజ్‌లు,నకిలీ బ్యాంక్ కాల్స్ ద్వారా ప్రజలు మోసపోతున్నారని,ఇలాంటి వాటికి స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓటిపి, ఏటిఎం వివరాలు,బ్యాంక్‌పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు.వాట్సప్‌లో వచ్చే ఏపికే లు డౌన్‌లోడ్ చేయవద్దని,సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయాలని,లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు.ప్రజలు తాము అప్రమత్తంగా ఉంటూ తమ చుట్టూ ఉన్న వారికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై శశాంక్,సర్పంచ్ హసీనా బానో,ఉప సర్పంచ్ శ్రీజ,వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** మండలంలోని అక్కరా జుపల్లి గ్రామానికి చెందిన బండ లక్ష్మి , మంచినీళ్ల చంద్రయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబా లను రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బోగం అనూప్ ఆద్వర్యంలో ఇరు కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజు, అక్తర్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణగిరిపల్లిలో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

**ప్రజాపక్షం/ములుగు :** వెంకటాపూర్ మండలం నారాయణగిరిపల్లిలోని పెంతకోస్తు ప్రార్థన మందిరం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరి గాయి. దీనికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు మంజుల హాజర య్యారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్ మంజులని ఫాస్టర్ జాకబ్ రాజ్(రా జయ్య), సంఘ సభ్యులు శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు.

## మాట నిలబెట్టుకున్న నూతన సర్పంచ్ సుమిత్ర

**ప్రజాపక్షం/గూడూరు :** సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికలో గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకున్న నూతన సర్పంచ్ బోడ సుమిత్ర వీర న్ననాయక్ వార్డుసభ్యులు బోడ రాజు మాట నిలబె ట్టుకున్నారు. శుక్రవారం గూడూరు మండలం హరిచంద్రతండా గ్రామపంచాయతీ పరిధిలోని కోత్తతండా ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పిస్తా నని ఎన్నిక ముందు హామీ ఇచ్చిన హామీని వార్డు సభ్యులు బోడ రాజు సర్పంచ్ బోడ సుమిత వీరన్న నాయక్ మాటప్రకారం బోరు మోటర్ మంజూరు చేయించి ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పిం చారు. హరిచంద్రతండా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్లానని తెలిపారు. కోత్తతండా వాసులు సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడతా

**ప్రజాపక్షం/కొడకండ్ల:** పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని కొడకండ్ల నూతన సర్పంచ్ దూలం మమత సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాల కమ్యూనిటీ హాల్‌లో కొడకండ్ల గ్రామ నూతన సర్పంచ్ దూలం మమత సతీష్‌ని మాల కమ్యూనిటీవాసులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించినం దుకు ప్రజలకు ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మహ్మద్ శన్న, ఏఎంసీ డైరక్టర్ బత్తుల వెంకన్న, వార్డు మెంబర్ కొమ్ము సరోజన, కుల సంఘ నాయకులు జక్కుల ప్రభాకర్, సంజీవరావు, జ్ఞానానందం, నరసింహ, దేవదానం, ప్రవీణ్, దేవయ్య, యాకన్న, భాస్కర్, స్కైలాబ్, దేవేందర్, వెంకన్న, బాబు, మహేష్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సిపిఐ 101వ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బంటు పాండు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు గల వంద సంవత్సరాల చరిత్ర గలిగిన పార్టీ సీపీఐ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ కేవలం సీపీఐ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండుగల ఐలయ్య, బి ప్రతాప్ రెడ్డి, రాపల్లి శాంతయ్య, మల్లం రమేష్, పొన్నబోయిన బాలరాజు, నారదాసు లింగం, పాల్గొన్నారు.

## ప్రోకామ్ స్లామ్ ఇంటర్నేషనల్ ఈవెంట్‌లో పతకాలు

### సాధించిన ఆర్‌పిఎఫ్ సబ్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/ములుగు :** ప్రోకామ్ స్లామ్ ఇంటర్నే షనల్ ప్రమోట్ చేసిన పలు నిర్దిష్ట రన్నింగ్ ఈవెం ట్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతాకాలు సాధించిన ఎర్రమట్టి నేల బిడ్డ ఆర్‌పిఎఫ్ సబ్ ఇన్ స్పెక్టర్ బలభక్తుల వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన బలభక్తుల(వెంకట్) వెంకటేశ్వర్లు రైల్వే శాఖలో సబ్ ఇన్స్‌స్పెక్టర్‌గా కొనసాగి, విశ్రాంత ఉద్యోగిగా క్రీడా రంగంలో కొనసాగుతున్నాడు, భారతదేశంలో ఇంటర్నేషనల్ ఎండ్యూరెన్స్ రన్నింగ్ ఈవెంట్‌లలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారాలలో ఒక్కటైన ప్రోకామ్ స్లామ్ పతాకం సాధించాడు. ఈ నెల 21న కోల్‌కతాలో టాటా స్టీల్ వరల్డ్ వారు నిర్వహించిన మార థాన్ 25 కిలోమీ టర్ల రన్నింగ్‌లో 2.28 నిముషాల నిర్ధిష్ట సమయంలో పూర్తి చేసి ప్రోకామ్ స్లామ్ పురస్కారాన్ని డైరెక్టర్ కెవిన్ చేతుల మీదుగా అందుకున్నాడు.

గతంలో ముంబాయిలో 42 కిలోమీటర్ల, బెంగుళూ రులో 10 కిలోమీటర్ల, న్యూఢిల్లీలో 21 కిలోమీటర్ల రన్నింగ్ ఈవెంట్‌లలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబ రిచాడు. వెంకటేశ్వర్లు ప్రోకామ్ స్లామ్ పురస్కారం సాధించినందుకు గాను రామచంద్రాపూర్ గ్రామస్తులు, అధికారులు ఆయనను అభినందించారు.

## వీరుల చరిత్రను భావితరాలకే అందించేందుకే దొడ్డి కొమురయ్య సినిమా

**ప్రజాపక్షం/ములుగు :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న విశ్రాంతి ఉద్యోగస్తుల భవనంలో కుమార్ పాద్య అధ్యక్షతన దొడ్డి కొమురయ్య సినిమా మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకులు ఎం సేనాపతి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో మంది తెలం గాణ బిడ్డలు నెలకొరిగారు కానీ ఇప్పటికి వారి చరిత్రలు బయటకు రాలేకపోయాయని, అందుకే దొడ్డి కొము రయ్య సినిమా ద్వారా ఆనాటి చరిత్రను నేటి తరానికి, ముందు తరాలకు అందించాలన్న ఆలోచనతో ప్రజల్ని భాగస్వాములు చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు రామచందర్, కుసూరి సదానందం, ధరావత్ రామచందర్ నాయక్, పోరిక పోమా నాయక్, అజ్మీర శ్యామల్ నాయక్, మూడ్ కసన్ సింగ్, కొర్ర రాజు, పోరిక రాహుల్ నాయక్, గుగులోత్ తిరుపతి, రత్నం ప్రవీణ్, బానోత్ అనిల్, బానోత్ రవీందర్, పోరిక కిషోర్, అజ్మీర దేవ్ సింగ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పేద ఇంటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా

**ప్రజాపక్షం/రేగొండ :** పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సిఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఉమ్మడి రేగొండ, మండలంలోని 83 మంది గాను, గోరుకొత్తపల్లి మండలాల్లోని 13 మందికి వివిధ గ్రామా లకు చెందిన మొత్తం మంది కల్యాణలక్ష్మి, షాదీము బారక్ లబ్ధిదారులకు రూ.96 లక్షల 11 వేల 136, విలువైన చెక్కులను రేగొండ రైతువేదికలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి కుటుం బాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించ డమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, అధి కారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మాటిచ్చాం ముందుకు వెళ్దాం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఇటీవల జరిగిన ఎన్నికలలో గ్రామాభివృద్ధి కొరకు ఇచ్చిన మాట ప్రకారం కోటిషారు పల్లి (నర్సింగాపూర్) రోడ్డు బాధ్యత నాదేనని సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూధన్‌రెడ్డి అన్నారు. మండలం లోని నర్సింగాపూర్‌లో మట్టిరోడ్డు పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వర లోనే అన్ని హంగులతో సీసీ రోడ్డు వేస్తామని గ్రామా లలో రాకపోకలకు రోడ్ల నిర్మాణమే అభివృద్ధి అని గ్రామంలో ఉన్న రాకపోకలకు సీసీ రోడ్డు నిర్మించి వారి చిరకాల కోరిక నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పింగిలి వేణుగోపాల్ రెడ్డి, వెంకట్, రాజయ్య, లక్ష్మి , అరుణ, రాధిక, పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో సీపీఐ పార్టీ జెండాను ఆవి ష్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, నాయకులు డానియల్, సోమన్న, శ్రీనివాస్, బిక్షపతి, రేణుబాబు, దానియేల్, ఎల్లయ్య, నాగేష్, రమేష్, మల్లేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్, దయా కర్, శ్రీకాంత్, ఎల్లయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలంలోని కుదురు పల్లి గ్రామంలోని చర్చిలో శుక్రవారం ఏసు జన్మదినం సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చల్ల సమ్మి రెడ్డి,ఉప సర్పంచ్ అమురాజి యశోద లను క్రిస్టి యన్ సోదరులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలి పారు.అనంతరం పాస్టర్ ఏసు బోదనలు వినిపిం చారు.క్రీస్తు బోదనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయ మని,సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం వంటి విలువలను తెలియజేస్తాయని అన్నారు.ఈ కార్య క్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** రానున్న ఎంపిటిసి, జెడ్పీ టీసీ ఎన్నికలలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకెళ్లి బీఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎంపీపీ, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇంచార్జి వై కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. అదే స్ఫూర్తితో రానున్న పరిషత్ ఎన్నికలలో పనిచేసి అత్యధిక స్థానాలు గెలుపొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్‌కు మార్, మాజీ జెడ్పీటీసీ శారద, పార్టీ సీనియర్ నాయ కులు గోపాల్ నాయక్, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసేవలో పేరు, కీర్తి సంపాదించుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజా సేవలో కీర్తి ప్రతిష్టలు సంపాదించుకోవాలని మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి అన్నారు. శుక్రవారం జనగామ ఆయు ష్మాన్ హాస్పిటల్ ఆవరణలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నిక లలో పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన నీరటి లక్ష్మి చంద్రయ్య, వార్డు మెంబర్లు మహంకాళి రాజు, పంగ వెంకన్న, రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం సర్పంచ్ దేగల రాజశేఖర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, జనగామ, జిల్లా కోఆర్డినేటర్‌గా ఏదునూరి వీరన్న

**ప్రజాపక్షం/లింగాల ఘణపురం :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కారేపాలు కొనసాగుతున్న సందర్భంగా, హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, కు, జనగామ జిల్లా, లింగాల ఘణపురం మండల కేంద్రానికి చెందిన, హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, జనగామ జిల్లా, కోఆర్డినేటర్‌గా, ఏదునూరి వీరన్న, నియమిస్తు న్నట్లు, హెడ్ సంస్థ చైర్మన్, మాధవ్, ఓ పత్రిక ప్రకటనలో తెలి పారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ, నమ్మకంతో, నన్ను నియ మించినందుకు, మాధవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి, దేవరకొండ సతీష్‌కు, ధన్యవాదాలు తెలుపుతూ సంస్థ ఎదుగుదలకు, నియంత్రం కృషిచేసి బాధితులకు అండగా ఉంటానని వారు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కు కట్టు బడి ఉంటానని తెలిపారు. ఈ పదవి బాధ్యతలు స్వీకరించినం దుకు, సంస్థ సభ్యులకు, పురపాములకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మన సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో 143వ సేవా కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయసులోనే భర్త మరణించి పిల్లల చదువులు పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్‌లోని లక్ష్మీపురంకు చెందిన అనంతుల మంజులకు రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాప కుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, పెరుమాండ్ల శ్రవణ్, దిడ్డి మోహన్, ప్రతాపగిరి గణేష్, ఆడెపు నరేందర్ పాల్గొన్నారు.

## టిఆర్‌ఎస్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు, వార్డు సభ్యులుకు ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/గూడూరు :** టిఆర్‌ఎస్ నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు ఉపసర్పంచ్‌లకు వార్డుసభ్యులుకు ఘనంగా టిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన చేశారు .గూడూరు మండలం కేంద్రంలోని శుక్రవారం టిఆర్ ఎస్ పార్టీ కార్యలయంలో సర్పంచ్ లకు ఉపసర్పంచ్‌లకు వార్డుసభ్యులుకు మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి నాయకలు హాజరై ఘనంగా సన్మానం చేశారు ఈసందర్బంగా రాష్ట్ర నాయకలు బీర వెల్లి భరత్‌కుమార్ రెడ్డి మహ్మద్ ఖాసిం మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వమే మళ్ళీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. తెలం గాణ రాష్ట్రంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వమే మళ్ళీ అధికారంలోకి రాబో తుందని స్థానిక సంస్థల ఎన్నికలో గూడూరు మండలంలో 12 సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం హర్షనాయమని రాబోయే ఎంపిటీసీలు జడ్పిటీసీలు ఎన్నికలను కూడా సమర్థవంతంగా ఎదు ర్కొని అధిక స్థానాలను కైవసం చేసుకోవాలని వారు అన్నారు. నేడు మహబూబాబాద్ జిల్లాలకు వస్తున్నా మాజీ మంత్రి కేటిఆర్ సభకు గూడూరు మండల నుండి భారీ ఎత్తున టిఆర్‌ఎస్ కార్యక ర్తలు ప్రజాప్రతినిథులు అందురు రావాలని పిలుపునిచ్చారు. ఈకా ర్యక్రమంలో నరసింహనాయక్ చందర్ వేణుమాదవరెడ్డి నూకల సురేందర్ కటార్‌సింగ్ తదితరుల పాల్గోన్నారు.

# ఫుట్‌బాల్ క్రీడాకారిణి కిరణ్మయికి ఆర్థిక చేయూత



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : అండర్ 19 ఫుట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపికైన మరికంటి కిరణ్మయికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక చేయూతనందించారు.మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మరికంటి కిరణ్మయి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. మణిపూర్ రాష్ట్రంలో జనవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కిరణ్మయి పాల్గొననుంది. మణిపూర్ వెళ్లేందుకు అవసరమైన ప్రయాణ ఖర్చుల కోసం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రూ. 22వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాపా ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కిరణ్మయి ఫుట్‌బాల్‌లో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి, జిల్లాకు పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కిరణ్మయిని పలువురు అభినందించారు.



**క్రీడాకారులకు ఫుట్‌బాల్ కిట్లు పంపిణీ..**

వి.వెంకటాయపాలెం గ్రామంలోని పాఠశాల ఫుట్‌బాటు క్రీడాకారులకు పుల్లఖండ పురుషోత్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం 22 మంది క్రీడాకారులకు ఈ కిట్లను అందజేశారు. ఫుట్‌బాల్ కిట్లను అందించిన ట్రస్టు నిర్వాహకులకు క్రీడాకారులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు, పుల్లఖండ సత్యనారాయణ మూర్తి, మైలవరపు నాగేశ్వరరావు, ఫుట్‌బాల్ కోచ్ కళ్యాణపు ఆదర్శ్, కాంగ్రెస్ నాయకులు కిలారు వెంకట రమణ, బానోత్ కిషోర్, జంగాల శ్రీనివాస్, పరిటాల ముత్తయ్య, మూడు శంకర్, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు సాయిరాం, గోపిచంద్, వీరబాబు, కోటి తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రతో షిరిడిసాయి మహారాష్ట్రకు భక్తులు



ప్రజాపక్షం/పెనుబల్లిః షిరిడిసాయి భక్తులు షిరిడికి పాదయాత్ర చేపట్టారు. ఏపీ రాష్ట్రం ఏలూరు జిల్లా పెదవేగి మండలం లక్ష్మీపురం గార్డెన్ చెందిన సుమారు 50 మందికి పైగా షిరిడి సాయి బాబా భక్తులు పాదయాత్రతో షిరిడి సాయినాథ సన్నిధికి బయలుదేరారు. సాయి పల్లకి మోస్తూ ఈ నెల 20వ తేదీ లక్ష్మీపురం గార్డెన్ నుండి 1050 కిలో మీటర్లు 45 రోజులు పాదయాత్రతో బయలుదేరి శుక్రవారం పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల సాయి భక్తులు వారికి స్వాగతం వారితో పాటు గ్రామ శివారు వరకు పాదయాత్ర చేపట్టి వీడ్కోలు పలికారు.

# ఘనంగా వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో వంగవీటి మోహన్‌రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా ప్రజల కోసం చేసిన ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్రి నర్సింహారావు, గోవింద శ్రీను, మల్లారం సర్పంచ్ కటిక కిరణ్, దుగ్గిదేవర కళ్యాణి, నాగ నర్సింహారావు, సాదం రమేష్, ఉపసర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, వార్డు సభ్యుడు రాధాకృష్ణ, లక్ష్మణ్, కోసూరు వేలాద్రి, పగడాల వెంకటేశ్వరరావు, సుంకర నాగేశ్వరరావు, కట్టా రామారావు పాల్గొన్నారు.

# తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్‌కి కాంపల్లి



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన సూర్యప్రకాశ్ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్(టిసిఎ) వారు నిర్వహించే తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్‌కి ఖమ్మం జిల్లా జట్టు తరుపున ఎంపికయ్యాడు. వరంగల్‌లో కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్‌లో ఈ నెల 27 నుండి 29 తేదీ వరకు జరిగే టోర్నమెంట్‌లో ఆడునున్నాడు. జిల్లా జట్టుకు ఎంపిక కావటం పట్ల నారాయణపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్ననాటి నుండి ఆటల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి జిల్లా జట్టుకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. నారాయణపురం గ్రామస్తులతో పాటు తల్లాడ మండల నాయకులు సూర్యప్రకాశ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి క్రికెట్‌లో రాణించాలని ఆకాంక్షించారు.

# అజనాపురంలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాపక్షం/ తల్లాడ : క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలతో తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో అభయ ఆంజనేయస్వామి ఆశీస్సులతో క్రికెట్ టోర్నమెంట్ 2026 నిర్వహించనున్నట్లు శుక్రవారం అంజనాపురం క్రికెట్ కమిటీ సభ్యులు తెలిపారు. 2026 జనవరి 6వ తేదీ నుండి 12 తేదీ వరకు ఖమ్మం, భద్రాద్రి, కొత్తగూడెం, ఎపి రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా ఈ మూడు జిల్లాల స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించనున్నట్ల తెలిపారు. దాతల సహకారంతో ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.15వేలు అందిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. అదేవిధంగా కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని, ఎంట్రీ ఫీజు రూ.1000 అని, రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ జనవరి 5 2026తేదీన ముగిస్తుందని, పూర్తి వివరాలకు 9652391304, 9652130915 కు సంప్రదించాలని కోరారు.

# యూరియా కోసం రైతుల ఇబ్బందులు





ప్రజాపక్షం/ రఘునాథపాలెం : వ్యవసాయ సాగు అవసరాలకు అనుగుణంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు మొక్కజొన్న, కూరగాయలు ఇతరత్రా పంటలను అధికంగా సాగు చేస్తుండడంతో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. సహకార సంఘాలకు వచ్చిన కొద్దిపాటి యూరియాను రైతులకు అందిస్తున్నప్పటికీ సరిపోవడం లేదని రైతులు వాపోతున్నారు. శుక్రవారం మండలంలోని వి. వెంకటాయపాలెం, రఘునాథపాలెం, మంచుకొండ సొసైటీల ద్వారా యూరియా పంపిణీ చేపట్టారు. వ్యవసాయ శాఖాధికారులు కూపన్లు జారీ చేసిన రైతులకు సొసైటీల వద్ద రెండు బస్తాల చొప్పున యూరియాను పంపిణీ చేశారు. మంచుకొండ సొసైటీ పరిధిలో ఎక్కువ గ్రామాలు, రైతులు ఉండడంతో సొసైటీకి వచ్చిన 445 యూరియా బస్తాలు సరిపోక రైతులు ఇబ్బందులు పడ్డారు. రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ఉమమహేశ్వరరెడ్డి తెలిపారు. యూరియా అందని రైతులకు రఘునాథపాలెం సొసైటీ, ఈర్లపుడి సెంటర్‌లో పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**పార్టీ కార్యాలయానికి విద్యుత్ దీపాలతో ముస్తాబు**





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని సిపిఐ ఖానాపురం హవేలీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలకు హాజరైన సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి శత వసంతాలు పూర్తయ్యాయన్నారు. సిపిఐ ప్రజల పక్షాన పోరాటాలు సాగించిందన్నారు. శత వసంతాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో జనవరి 18న జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని కోరారు. శత వసంతాల సందర్భంగా హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ ఆధ్వర్యంలో సిపిఐ కానాపురం హవేలీ పార్టీ కార్యాలయానికి రంగులు వేయించి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, జాకీర్, అముదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో గాయత్రి బ్యాంక్ ప్రారంభం





ప్రజాపక్షం/వైరాః వైరా మున్సిపలిటీలో నూతనంగా నిర్మించబడిన గాయత్రి బ్యాంక్ సేవలు గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలు పారదర్శకంగా విస్తరించనున్నట్లు గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్, వైరా మురళీకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ కాపా మురళీ కృష్ణ, అయ్యప్ప దేవస్థానం చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు తెలిపారు. వైరాలో ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంవ 70వ శాఖను వారు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించబడిన బ్యాంకు ప్రస్తుతం మల్టీస్టేట్ బ్యాంకుగా రూ.3870 కోట్ల వ్యాపారాన్ని సాధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలవ్యాప్తంగా 69 బ్రాంచీలతో రోజురోజుకి అభివృద్ధి చెందుతుందన్నారు. వైరా ప్రజలందరూ బ్యాంకు సేవలను వినియోగించుకొని బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజనల్ హెడ్ కోటా శ్రీనివాసులు, బ్రాంచ్ హెడ్ షేక్ రహీముతుల్లా, బ్యాంక్ సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బొర్రా రాజశేఖర్



ప్రజాపక్షం/వైరాః వైరా మున్సిపాలిటీ 14వ వార్డు ఇందిరానగర్ కాలనీలో జరిగిన ఇక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ క్రీస్తు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ మానవ పాపాల కొరకు ఈ లోకానికి వచ్చి సిలువలో మనకొరకు రక్తం చిందించిన ఆ కరుణామయుడి జయంతి ప్రపంచ దేశాల్లో జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పమ్మి దాసు, మోదుగు లక్ష్మయ్య, పమ్మి రాజు, ఆదూరి ప్రేమ్‌కుమార్, కుక్కల నాగభూషణం, పమ్మి అర్జున్, పిడియాల నరేష్, మోదుగు సురేష్, కాకటి నర్సింహారావు, కరిష వాసు, కాకటి వినోద్, మోదుగు సురేష్, చాట్ల దానియేలు, దేవరపల్లి కాంతారావు, మోదుగు నాగబాబు, పమ్మి సతీష్, మోదుగు కృష్ణ, ఇందిరానగర్ యూత్, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్సై రామారావును మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ శీలంచంద్రశేఖర్‌రెడ్డి



ప్రజాపక్షం/వైరాః వైరా ఎస్సై పుప్పాల రామారావును శుక్రవారం వైరా మండలం నారపునేనిపల్లి నూతన సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు పాల్గొన్నారు.